---

ఖడ్గం..ఖడ్గం..ఖడ్గం..ఖడ్గం.. ||2||

ఓం కారనాదంతో.. అంకురించిన వేద ధాత్రికి సంకేతం ఈ ఖడ్గం

హ్రీంకార నాదంలో.. సంచరించే ఆదిశక్తికి  ఆకారం ఈ ఖడ్గం

యుగయుగాలుగా గమనమాగని ఘనత ఈ ఖడ్గం

తరతరాలుగా తరలివచ్చిన చరిత ఈ ఖడ్గం

తనకళ్లముందె సామ్రాజ్య శిఖరాలు మన్నుపాలైనా

క్షణమైన తనగాధ గతములో విడిచి మృతి ఒడి చేరనిదీ ఖడ్గం

పూటకో పడమరను దాటి పూర్వాద్రిపై నిత్య ప్రభాతమై వెలుగుతున్నదీ భరత ఖడ్గం

కేవలం ఆయుధం కాదు ఈ ఖడ్గం ఏదో మహా అద్భుతం ఉన్నదీ ఖడ్గం

మూడువన్నెల కేతనముగా మింటికి ఎగసి కాలానికి ఎదురేగు యశోరాశి ఈ ఖడ్గం

హరిని ధరపై అవతరించగ గెలుచు కొచ్చిన భక్తి ఖడ్గం

నరులోని దైవాంశమే దర్శించి కొలిచిన ముక్తి మార్గం

ఆర్త రక్షణకై ధరించిన ధీరగుణమీ ఖడ్గం

ధూర్త శిక్షణకై వహించిన ఖరుకుతనమీ ఖడ్గం

హుంకరించి అహంకరించి అతిక్రమించిన ఆకతాయుల అంతుచూసిన క్షాత్ర స్తత్వం

అస్తమించని అర్క ఖడ్గం

శరణుకోరి శిరస్సువంచి సమాశ్రయించిన అన్నిజాతుల పొదువుకున్న ఉదారతత్వం

జగపతిమరువని ధర్మఖడ్గం

నిద్దురమత్తును వదిలించే కెంజాయుల జిలుగీ ఖడ్గం

చిక్కటి చీకటి చీల్చుకు వచ్చే తెల్లని వెలుగీ ఖడ్గం

మట్టిని చీల్చుకు చిగురించే సిరిపచ్చని చిగురీ ఖడ్గం

కెంజాయల  జిలుగీ ఖడ్గం తెలతెల్లని వెలుగీ ఖడ్గం సిరిపచ్చని చిగురీ ఖడ్గం



Contributed By: Narayana Swamy

www.telugulyrics.org